# <u>ఆరవ భారత్-మెక్సికో జాయింట్ కమిషన్ సమావేశము</u>

అక్టోబర్ 22, 2014

ఆరవ భారత్-మెక్సికో జాయింట్ కమిషన్ సమావేశము (JCM) అక్టోబర్ 22, 2014 న జరిగినది. సమావేశమునకు విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ మరియు మెక్సికో విదేశాంగ మంత్రి శ్రీ జోస్ ఆంటోనియో మేయదే కురిబ్రెన సహాధ్యక్షత వహించారు. 1984 లో ఈ యంత్రాంగమును మొదలు పెట్టిన తరువాత మంత్రుల స్థాయిలో JCM జరగటము ఇదే మొదటి సారి. మెక్సికో విదేశాంగ మంత్రి తో పాటు ఉప విదేశాంగ మంత్రి శ్రీ కార్లోస్ డే ఇకాజ మరియు మెక్సికో మంత్రిత్వ శాఖల ప్రతినిధులతో కూడిన దేలెగేషన్ వచ్చింది.

ఇద్దరు మంత్రులు ఇరు దేశాల ద్వైపాక్షిక బంధానికి సంబంధించిన అన్నీ విషయములు – రాజకీయ, ఆర్థిక, వ్యాపార, శక్తి సంబంధిత, పారంపరిక ఔషధములు, సైన్స్ మరియు టెక్నాలజి, స్పేస్, విద్యా సంబంధిత టూరిజం, కాన్సులర్ మరియు సాంస్కృతిక – చర్చించారు. వారు ఇంకా ముఖ్యమైన ప్రాంతీయ మరియు భారత్ ఇంకా కమ్యూనిటీ ఆఫ్ లాటిన్ అమెరికన్ కరిబ్బేయన్ స్టేట్స్ (CELAC) మరియు పసిఫిక్ అల్లియన్స్ మధ్య కొనసాగుతున్న సంబంధాలతో సహా అనేక బహుపాక్షిక విషయాలు కూడా చర్చించారు.

20 అక్టోబర్ 2014 JCM తో పాటుగా S&T, టూరిజం మరియు అగ్రికల్చర్ పై జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశములు జరిగాయి. ఈ సమావేశములో ISRO మరియు మెక్సికన్ స్పేస్ ఏజెన్సీ ల మధ్య శాంతియుత ప్రయోజనాల కొరకు అంతరిక్ష సహకారము గూర్చి ఓ MOU పై సంతకాలు జరిగాయి.

మంత్రుల స్థాయిలో జాయింట్ కమిషన్ సమావేశము జరిగితే 2007 లో ఏర్పడిన "ప్రత్యేక భాగస్వామ్యము" మరింత బలపడ గలదని ఇద్దరు మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 22, 2014